# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

DECEMBER-2012

సంవత్సర చందా రూ.50/-

# సంక్షిప్త వార్తలు

2012 నవంబరు నెల ఆరంభములో ప్రతికూల వాతావరణముండినను ప్రభువు పనికి ఎక్కడా ఆటంకము కలుగలేదు మరియు ప్రభువు మహిమార్థమై అనేక పనులు కొనసాగించబడెను.

2012 అక్టోబరు 29వ తేదీనాటికి అమెరికా నుండి సహోదరి బెట్టీచోట్ గారు కాకినాడ చేరుకొనిరి. ఆమె ప్రఖ్యాత మిషనరి జె.సి.ఛోట్‌గారి సతీమణి. జె.సి.ఛోట్‌గారు 2008లో ప్రభువునందు నిద్రించిన సంగతి చదువరులకు విదితమే, ఆమె నవంబరు 9వ తేదీ నాడు న్యూఢిల్లీ ప్రయాణమై అక్కడనుండి అమెరికా సురక్షితముగా చేరుకొనిరి.

నవంబరు 5వ తేదీనాడు కొత్తపేట మండలం వీధివారిలంకలో గొప్ప సువార్త కూటము,స్థానిక సంఘ వార్షికోత్సవము జరిగినది.దానిలో జిమ్ కెల్లీగారు, థెర్మన్ హాడ్జ్‌గారు, జేమ్స్ విల్‌కట్‌గారు,జాషువా గూటం గారు పాల్గొని వాక్యపరిచర్య చేసిరి.తదుపరి 14మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి.కూటమునకు హాజరైన వారందరికి స్థానిక సంఘము మంచి విందు ఏర్పాటు చేసిరి.బాప్తిస్మము పొందినవారికి ఒక బైబిలు,ఒక కీర్తన పుస్తకము స్థానిక సంఘము బహుమతిగా యిచ్చిరి.వీధివారిలంకలో సోదరులు కోనాల డేవిడ్‌రాజు గారు మంచి పరిచర్య చేస్తు సంఘమును పలు విధములుగా అభివృద్ధి పరచుచున్నారు.కోనసీమలో యున్న క్రీస్తుసంఘములకు వీధివారిలంకలోయున్న సంఘమునకు ఆదర్శప్రాయము.

నవంబరు 6,7,8 తేదీలలో కాకినాడ సత్యవాణి-క్రీస్తుసంఘ ఆవరణములో బైబిలు లెక్చర్‌షిప్ జరిగెను. ఆ మూడు దినములలోను ఆంధ్రరాష్ట్ర మంతటి నుండి వచ్చిన ప్రజలతో సత్యవాణి ఆవరణము కిక్కిరిసిపోయెను. అనేకమంది స్వదేశ,విదేశ సహోదరులు వాక్యపరిచర్య చేయగా హజరైన వారందరు గొప్పఆత్మీయ మేలులు పొందగలిగిరి.

6వ తేదీ ఉదయం థెర్మన్ హాడ్జ్ గారు, జేమ్స్ విల్‌కట్ గారు మంచి వాక్య పరిచర్య చేసిరి.మధ్యాహ్నం లూయిస్ రష్ మోర్‌గారు,జిమ్ కెల్లీగారు

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 33 | డిసెంబరు - 2012 | సంచిక - 5


## యేసుక్రీస్తు సువార్త

### (The Gospel of Jesus Christ )

అపొ. పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక 1:14-17లో ఇట్లు వ్రాసెను: "గ్రీసు దేశస్థులకును, గ్రీసు దేశస్థులు కాని వారికిని, జ్ఞానులకును, మూఢులకును నేను ఋణస్థుడను. కాగా నావలన నైనంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడనుకాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగ జేయుటకు అది దేవుని శక్తియై యున్నది".

సువార్తను బోధించు గొప్పభారము అతనిపై యున్నదని పౌలు గ్రహించెను. మానవులందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారని అతడెరుగును. అయితే పాపములోబడి నశించుచున్న వారిని యేసుక్రీస్తు సువార్త తప్ప మరొకటి రక్షింపలేదని ఆతడెరుగును. అందువలననే దేవుని శక్తియైన యేసు సువార్తను బోధించుటకు అతడెల్లప్పుడు సిద్ధముగా యుండెను.

యేసుసువార్తలోకమందంతటా

ప్రకటింపబడవలెనని దేవుడు కోరు
చున్నాడు. అందుకే "మీరు సర్వ లోకము
నకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటిం
చుడి" యని యేసు తన శిష్యుల నాజ్ఞాపిం
చెను. అయితే సువార్త అనగా యేమిటి ?
సువార్తయనగా మంచివార్తయని అర్థము.
ఈ మంచివార్తయేమిటో అపో.పౌలు 1
కొరింథి 15:1-4లో ఇట్లు వివరించెను:
"మరియు సహోదరులారా, నేను మీకు
ప్రకటించిన సువార్తను మీకు తెలియ
జేయుచున్నాను.......... నాకియ్య
బడిన ఉపదేశమును మొదట మీకు
అప్పగించితిని. అదేమనగా లేఖనముల
ప్రకారము క్రీస్తుమన పాపముల నిమిత్తము
మృతిపొందెను, సమాధి చేయబడెను,
లేఖనముల ప్రకారము మూడవ దినమున
లేపబడెను".

సువార్తలో మనము నమ్మవలెన్ను గొప్ప
విషయములున్నవి. అవేవనగా :

క్రీస్తు మన పాపముల నిమిత్తమై
మృతిపొందెను, సమాధి చేయబడెను,
మూడవ దినమున తిరిగి లేచెను. గనుక
యేసుక్రీస్తు మరణము, సమాధి, పునరు
త్థానములను వాస్తవములు సువార్తలో గల
గొప్ప వాస్తవములు అని మనము గ్రహించ
వలెను.

ఇంచుమించు రెండు వేల సంవత్స
రముల క్రితము యేసు క్రీస్తు అను ఒక
వ్యక్తి ఈ భూమిపై ఉద్భవించెను సంగతి
ఎవరు కాదనరు. ప్రపంచముతో జరిగిన
సంగతులన్నిటికంటె, యేసుక్రీస్తు యొక్క
జననము ముఖ్యమైనది. ఆయన 33 1/2
సంవత్సరములు మాత్రమే ఈ లోకములో
జీవించెను, ఆయన మూలముగ ఈ
ప్రపంచ చరిత్రయే మార్చబడెను. ఈ
లోకము ఆరంభమైనది మొదలుకొని
యుగాంతమువరకు ఆయనలాంటి సంఘటన
మరొకటి యెన్నడు జరుగలేదు. అంతే
గొప్ప వ్యక్తి ఈలోకములో ఎన్నడు జీవించ
లేదనుకొనుట బుద్ధిహీనతయగును.
చరిత్ర యేసు యొక్క జననమును గూర్చి
ఎంతో ఒప్పుకొనుచున్నది, ఆయన
మరణించుటకూడ అంతే గొప్ప సత్యమని
ఒప్పుకొనుచున్నది. ఆయన క్రూరముగ
హింసింపబడి సిలువ వేయబడెను. ఎరువు
తెచ్చుకొనిన సమాధిలో ఆయన శరీరముం
చబడెను, గాని మూడవ దినమున ఆయన
సమాధిని జయించి సజీవుడై తిరిగి లేచెను.
నాటినుండి నేటివరకును ఈ వాస్తవిక
సంగతులు ప్రకటింపబడగా లక్షలాది
ప్రజలు నమ్మిరి. ఈగొప్ప సత్యములను
పౌలు ప్రకటించెను. ఆ ప్రకటనను అతడు
సువార్తయని పిలిచెను.

మనము నమ్ముటకు సువార్తలో
వాస్తవము లెట్టున్నవో, అట్లే మనము
లోబడుటకు అందు ఆజ్ఞలు కూడ
యున్నవి. 1 యోహాను 3:23 ఇట్లు
చెప్పుచున్నది: 'ఆయన ఆజ్ఞయేదనగా

-ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింపవలెననునదియే". అందులకే "నేను ఆయనను (అనగా దేవుని) అని మీరు విశ్వసింపని యెడల మీరు మీపాపములోనే యుండి చని పోవుదురని" యేసు చెప్పెను (యోహాను 8:24). మీరు దేవునియందు విశ్వాస ముంచుచున్నారు. నాయందును విశ్వాసముంచుడియని యేసు యోహాను 14:1లో చెప్పెను. ఈనాడు క్రీస్తును గూర్చి వినుటద్వారా గాని లేక చదువుట ద్వారా గాని మనకు విశ్వాసము కలుగునని రోమా 10:17, యోహాను 20:30,31 వలన తెలియుచున్నది.

మనము యేసునందు విశ్వాస ముంచుటయే గాక, పాపముల విషయమై మారుమనస్సు పొందవలెనని సువార్త ఆజ్ఞయైయున్నది. అపొ.కా.17వ అధ్యాయములో పౌలు ఏథెన్సుపుర ప్రజలకు సువార్తను బోధించుట చూడ గలము. ఏథెన్సు ప్రజలు మూఢనమ్మకములలోను, విగ్రహారాధనలోను నిమగ్నులై యుండిరి. అయితే అట్టివారు అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు దేవుడు ఆజ్ఞాపించుచున్నాడని పౌలు ప్రకటించెను (అపొ.కా. 17:30). "మీరు మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి"యని అపొ.కా. 2:38లో ఆజ్ఞాపించెను. అయితే మనము మారుమనస్సుపొందనియెడల మనందరము నశింతుమని యేసు చెప్పెను (లూకా 13:3). మారుమనస్సు అనగా పాపములను విసర్జించుటయే గాక, దేవుని తట్టు తిరుగుటయని కూడ గ్రహించవలెను.

యేసునందున్న మన విశ్వాసమును మనుష్యులయెదుట ఒప్పుకొనవలెనని సువార్త తరువాత ఆజ్ఞ నిచ్చుచున్నది. అందుకే యేసు ఇట్లనుచున్నాడు: "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యులయెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును ఎరుగనందును". నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును అని పౌలు రోమీయులకు వ్రాసెను (రోమా 10:10).

తరువాత, బాప్తిస్మము పొందవలెను అని సువార్త ఆజ్ఞయిచ్చుచున్నది. మనము పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను. బాప్తిస్మము దేవుని ఆజ్ఞయై

యున్నది. "నమ్మిబాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16). ఎవరైనను సువార్తను ప్రకటించుచు విశ్వాసులైనవారు మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందనవసరము లేదని ప్రకటించుచున్న యెడల, అట్టివారు అపొ. పౌలు ప్రకటించిన సువార్తను ప్రకటించుటలేదు. మొదటి శతాబ్దములో సువార్త ప్రకటింపబడిన సందర్భము లన్నిటిలోను మారుమనస్సుపొందిన విశ్వాసులు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపింపబడిరి. పౌలుగా మారిన సౌలు బాప్తిస్మము పొంది తన పాపములను కడుగుకొనుమని ఆజ్ఞాపింపబడెను (అపొ.కా. 22:16). బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నదియని పేతురు వ్రాసెను (1పేతురు 3:21). బాప్తిస్మము పొందుటద్వారా సువార్త ఆజ్ఞలకు లోబడినతక్షణమే మనము క్రీస్తులోను, ఆయన సంఘము తోను చేర్చబడుదుము.

మనము నమ్ముటకు వాస్తవములు, లోబడుటకు ఆజ్ఞలు మాత్రమే గాక సువార్తలో మన మనుభవించుటకు గొప్ప దీవెనలుకూడ కలవు. పాప క్షమాపణ సువార్తయిచ్చు గొప్ప వాగ్దానమై యున్నది. పాపక్షమాపణయే గాక పరిశుద్ధాత్మ అను వరము కూడ మనకు వాగ్దానము చేయబడియున్నది. పరిశుద్ధాత్ముడు సువార్తద్వారా మనకిచ్చు వరములు లేక ఫలములు యేవనగా: "ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" (గలతీ 5:22). ఈయాత్మ ఫలములు మన జీవితములో కనబడుట యెంతో గొప్ప దీవెనయై యున్నది. ఈ దీవెనలన్నియును సువార్తకు లోబడుట ద్వారా మనము అనుభవించగలము. మనము సువార్తకులోబడగా దేవుని పిల్లలమన బడుదుము, ఆయన నిత్యరాజ్యవారసుల మగుదుము అని దైవవేదము చెప్పుచున్నది. "నిత్య జీవము అనుగ్రహింతుననునదియే ఆయన తానే మనకు చేసిన వాగ్దానము" (1యోహా 2:25).

సువార్త ప్రశస్తమైనది గనుక ప్రకటించువారు జాగ్రత్తగా ప్రకటించవలెను. కొందరు సువార్తను తమ కిష్టము వచ్చిన రీతిగా మార్చివేసి బోధింతురు. అందుకే అపొ. పౌలు ఇట్లనుచున్నాడు. "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను, పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక" (గలతీ 1:8). మొదట శతాబ్దములో అపొస్తలులు ప్రకటించిన సువార్తనే యీనాడును మనము ప్రకటింప బాధ్యులమై యున్నాము.

సువార్తప్రకటింపబడగా సువార్తను విని, విశ్వసించి, దానికి మనము విధేయత

చూపుట అత్యవసరము. లేనియెడల దేవుని ఉగ్రత మన మీద నిలుచును. అపో. పేతురు ఇట్లనుచున్నాడు: “ తీర్పు దేవుని ఇంటియొద్ద ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును? మరియు నీతి మంతుడే రక్షింపబడుట దుర్లభమయితే భక్తి హీనుడును పాపియు ఎక్కడ నిలుతురు?” (1పేతురు 4:17,18). 2 థెస్స1:7-9 కూడ దయచేసిచదువండి.

ఈరోజు యేసుక్రీస్తు సువార్తలోని వాస్తవములను, ఆజ్ఞలను, దీవెనలను క్లుప్తముగా మీకు తెలియజేసితిని. మీరింకను సువార్తకులోబడని యెడల, సమయమును పోనీయక వెంటనే యేసు సువార్తకులోబడి ఆయన యిచ్చు దీవెనలను పొందండి.

## దేవుడు ప్రార్థనలు విని జవాబిచ్చును
## (God Hears and Answers Prayers)

పరమందొక దేవుడున్నాడు! మనకెట్లు తెలియును? ఏలయనగా ఆయన మన ప్రార్థనలకు జవాబిచ్చును. ఇది మనకెట్లు తెలియును? మనం జీవించుచున్న లోకమే దానికి రుజువు. అయితే అది ఏ రీతిగ రుజువు ?

**దేవుడు మన అవుసరములు తీర్చుచున్నారు.**

దేవుడు మానవుని గూర్చి అతని అవుసరములను గూర్చి చింతించుచున్నాడని ఈలోక నిర్మాణపద్ధతి మనకు నిరూపించుచున్నది. మానవుని శరీరం నూటికి తొంభై పాళ్లు నీరే. ఈ ప్రపంచములో నాలుగు వంతులలో మూడు వంతులు నీరే గనుక దేవుడు అంతరించలేని నీటిని సరఫరా చేసి యున్నారు. మానవుని ఆకలితీర్చడానికి దేవుడు భూమిపై సమృద్ధియైన ఆహారాన్ని ఉంచి యున్నారు. మనం అలసిసొలసి యున్నపుడు కొన్ని గంటల పాటు నిద్రించెదము. తద్వారామన శక్తిపునరుత్పత్తియగుచున్నది. దేవుడు మానవుని భౌతికావసరములను గూర్చి చింతించుచు యున్నారని ఇవన్నీ మనకు సూచించుచున్నవి.

**దేవునిపై ఆధారపడులాగున మనం చేయబడ్డాము.**

అనుదినం దేవుడు సుందర సూర్యాస్తమయాన్ని సూర్యోదయాన్ని మానవుని సంతోషం కొరకు కలుగుజేసి, మానవుని భౌతికావుసరములన్నీ తీర్చు టకు భూమిలో సమృద్ధియైన నిల్వలుంచి, ప్రార్థన ద్వారా మాత్రమే తీర్చబడుకాంక్షలను అతని హృదయములో యుంచి, అతని విజ్ఞాపనల యెడల స్పందించకుండా దేవుడు వుంటారని నీవు తలంచుదువా?

మానవుడు పరిపూర్ణుడే అయితే దేవుడు తన సింహాసనమందు విశ్రమించి యుండేవారు, అతని అవుస

రాలను గూర్చి చింతించేవారు కాదు. గాని మానవుడు రోగముకు, బాధకు మరణానికి గురి అయ్యేవానిగ చేయబడ్డాడు. మనమాయన దగ్గరకు తప్పక వెళ్లేవారిగ మనలను ఆయన చేసారు. ఆయన మనలను అట్లు చేసినందున మన విజ్ఞాపనలనాలకించకుండా ఆయన తన ముఖమును త్రిప్పుకొను వాడు కాదు. మనలను ఒంటరిగ ఆయన విడనాడ లేదు.

**మానవునికొరకు దేవుడు ప్రపంచాన్ని చేసారు.**

మానవుడు లేకుండా ఈలోకము సంపూర్తికాదు. మానవుడు ఈలోకము కొరకు. ఈలోకము మానవుని కొరకు చేయబడ్డాయి. ఆయాలోహములు, ఖనిజములు, పెట్రోలు, బొగ్గు, విద్యుచ్ఛక్తి, రేడియో, టి.వీ, భూగర్భజలాలు మొదలైన వాటితో జంతువులేమి చేసుకొంటాయి? ఇవన్నీ కేవలము మానవుని ప్రయోజనము కొరకే చేయబడ్డాయి. మానవుడు లేకుండా ప్రకృతి సంపూర్ణముకాజాలదు. వ్యవసాయము, పశుసంపద<u>ద</u> మానవుని వలన మెరుగు చేయబడ్డాయి. మానవుని పెంపకము వలన చివరకు శునకములు, మార్జాలములు కూడా సాదువుగా తయారైనవి. మానవుడెక్కడికి వెళ్లినా పొలములు సమృద్ధిగా పండును, పట్టణములు, రోడ్లు నిర్మించబడును, పుష్పములు విచ్చలవిడిగా పూయును, పక్షులు స్వేచ్ఛగా పాడును. ఇండ్లు నిర్మించబడును. ప్రకృతిని లొంగదీయుటకు, ఏలుటకు, ఆధిపత్యము చేయుటకు మానవునికొక్కనికి మాత్రమే శక్తి ఈయబడెను. మానవుని కొరకు దేవుడు భూమిని అట్లు సంకల్పించెను. మానవుని అవుసరములను ఆయన ఎరిగియుండి అతని కృషిని ఆశీర్వదించును, తన పనిని జరిగించుట కొరకు ఆయన మానవుని తన సేవకునిగా వినియోగించును.

**మనం విజ్ఞాపన చేయాలని ఆయన ఆహ్వానించును:**

దేవుడు మానవుని గూర్చి చింతించుటయేగాక, సహాయము కొరకు మనం ఆయనను అభ్యర్థించాలని ఆహ్వానించుచున్నారు. "అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకుదొరకును, తట్టుడి మీకు తీయబడునని" ఆయన వాగ్దానము చేసారు (మత్తయి 7:7), "మీరు చెడ్డవారై యుండియు మీపిల్లలకు మంచి ఈవులనియ్య నెరిగియుండగా పరలోక మందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి అంతకంటె నిశ్చయముగా మంచి యీవులనిచ్చును" అని యేసు చెప్పెను (మత్తయి 7:11). "ప్రభువు కన్నులు నీతిమంతుమీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవి" యని 1పేతురు 3:12 చెప్పుచున్నది. "గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు

కృపపొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము" (హెబ్రీ 4:16).

**దేవుడు తరుచు ఎందుకు జవాబీయరు?**

నేను చాలప్రార్థించాను, దేవుడు జవాబీయలేదు, ఆయన యున్నారని నేను నమ్మనని కొందరు చెబుతారు. అయితే దేవుడు జవాబీయలేదని మీకెట్లు తెలుసు? "నేనడిగినది ఆయన ఇయ్య లేదు గనుక" యని మీరు జవాబీయ వచ్చును. అయితే నీవడిగింది పొందలే నందుకు చాల మంచి కారణముండి యుండ వచ్చును. "మీరడిగినను మీభో గముల నిమిత్తము దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరు కుటలేదు" అని యాకోబు 4:3 చెప్పు చున్నది. ఇంకొక మాటలో కేవలం మన స్వార్థం కొరకు స్వార్థపరప్రార్థనలు చేస్తే మనం పొందము. నీది స్వార్థపర ప్రార్థనా? ఆ ప్రార్థనంతా నీ కొరకేనా?

**అడిగింది దేవుడిస్తారు, ఎక్కువ యిస్తారు**

మన ప్రార్థనలకు దేవుడు నాలుగు విధాలుగా జవాబిస్తారని మనం జ్ఞాపక ముంచుకోవాలి. మొదటిగా మనం అడిగినదే కాకుండా అంతకంటే ఎక్కువ దేవుడీయవచ్చును. ఇశ్రాయేలు రాజైన సొలొమోను జ్ఞానము కొరకు అడిగాడు. అతడు నిస్వార్థంగా అడిగాడు గనుక దేవుడతని విజ్ఞాపనకు జవాబిచ్చారు. అతడడిగినదే గాక ఇంకా ఎంతో ఎక్కువ దేవుడతనికి యిచ్చారు.

రెండవదిగా, మనం అడిగిందేదో అదే దేవుడిస్తారు. ఏలియా వర్షము కొరకు ప్రార్థించగా, వర్షము కురిసెను.

మూడవదిగా, మనం అడిగిన దానికి బదులు ఇంకొకటిదేవుడిచ్చును. తన శరీరములో యున్న ముల్లు తొలగింపబడా లని అపో.పౌలు ముమ్మారు ప్రార్థించాడు (2 కొరింథీ 12:7). "అందుకు నాకృప నీకు చాలును, బలహీనత యందు నాశక్తి పరిపూర్ణమగుచున్నదని" దేవుడతనికి జవాబిచ్చెను. తన శరీరములో యున్న బలహీనత తొలగించబడాలని పౌలు ప్రార్థన చేస్తే, దేవుడు దానికి బదులు ఇంకొ కటి యిచ్చారు. అతని ప్రార్థనలకు దేవుడు జవాబిచ్చారు. నీవు పొందని దానికి దేవుడింకొకటి యిస్తే దేవుని నిందింపవద్దు. దేవుడు జవాబీయలేదనుకోవద్దు, 'దేవుడు జవాబిచ్చారు. నీవడిగింది గాక నీకేది మేలైనదో దానినే దేవుడిచ్చారు. నీ పిల్లల డిగిన ప్రతి సంగతి నీ విస్తావా? వారడిగేది వారికి మంచిదికాదని ఒక్కోసారి నీవు చెప్పవా? అట్లు చేయుటలో నీవునీ బిడ్డ లను ప్రేమించుచున్నావని తెలియ జేయుట లేదా? వారి ప్రతి కోరిక నెరవేరిస్తే నిజానికి నీవు వారి యెడల యదార్థమైన ప్రేమ కలిగి లేవు ఏలయనగా వారికేది శ్రేష్టమో పిల్లలకు తెలియదు. మనకేది అవసరమో దేవునికి బాగా తెలుసు. నీవడిగింది ఆయన

ఇయ్యకపోతే అది నీమేలు కొరకే అని తెలుసుకో, దేవుని నిందించవద్దు.

నాల్గవదిగా, మనం అడిగిన దానిని దేవుడు నిరాకరించవచ్చు. దేవుడు నిరాకరిస్తే ఆయన జవాబియ్యలేనట్లేగదా యని నీవనుకోవచ్చు, గాని ఆయన జవాబిచ్చారు. నీవడిగితే ఆయన 'నో' (కాదు, వద్దు) అని జవాబిచ్చారు. మీపిల్లలడిగినదానికి వద్దు అనిచెబితే అది జవాబే గదా. గెత్సెమనెలో క్రీస్తు "నాతండ్రీ సాధ్యమైతే ఈగిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్మ" అని ప్రార్థించారు, "అయినను నాయిష్టప్రకారము కాదు, నీచిత్త ప్రకారమేకానిమ్మని" ఆయన చెప్పారు (మత్తయి 26:39). ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మనమనవి ఆలకించును అని 1 యోహాను 5:14 చెప్పుచున్నది. నీవడిగింది దేవుడు నిరాకరిస్తే, అది ఆయన చిత్త ప్రకారము లేదన్నమాట. అంటే మన చిత్తము ఆయన చిత్తప్రకారము లేక పోతే ఆయన నిరాకరించును, దేవుని చిత్తమేమిటో నాకెట్లు తెలియును? అని నీవడుగవచ్చును. అది మనకు అన్నివేళలా తెలియదు, గెత్సెమనెలో క్రీస్తుకు కూడ తెలియదు అందువలననే నా చిత్తప్రకారము కాదు, నీచిత్తమే సిద్ధించును గాక యని ఆయన ప్రార్థించారు. అందు వలన మనం ప్రార్థించునపుడు దేవుని చిత్తమే ఎల్లవేళలా సిద్ధించునట్లు ప్రార్థించాలి, ఒక వేళ దేవుడు నిరాకరిస్తే కృతజ్ఞత భావమే కలిగియుండాలి గాని తిరుగుబాటు తనము కూడదు. ఆయన వద్దని జవాబిచ్చినా మనం ఆయనను ప్రేమిస్తునే యుండాలి. నీవు నీతిమంతుడవైతే దేవుడు వద్దని జవాబిచ్చినపుడు అది నీమేలు కొరకేయని గ్రహింతువు.

అయితే నీవు నీతిమంతుడవు కాకపోతే దేవుడునీ ప్రార్థనలకు జవాబీయరని తెలిసికోవాలి. "మీదోషములు మీకును మీదేవునికిని అడ్డముగా వచ్చెను' మీ పాపములు ఆయన ముఖము ను మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు" (యెషయా 59:2). "ధర్మశాస్త్రము వినబడకుండ చెవినితొలగించుకొను వాని ప్రార్థన హేయము" అనిసామెతలు 28:9 చెప్పుచున్నది.

## అత్యవసరాల్లోనే దేవుడా ?

దేవుడు అత్యవసరాల దేవుడని కొందరు భావిస్తారు, అంటే వారికేమైనా ఆపదగాని, అనారోగ్యముగాని సంభవిస్తేనే దేవుని తలంచుకొంటారు, మిగతా విషయాల్లో ఆయన పేరెత్తరు. అంతామంచిగా జరుగుచున్న వేళలలో మనం దేవుని జ్ఞాపకముంచుకోకపోతే మనం ఆపదలలో యున్నపుడు ఆయన మన ప్రార్థన ఎట్లు వింటారు? మన ప్రార్థనలు వినబడాలంటే మనం నీతిగల జీవితాన్ని జీవించాలి. "ప్రభువు ముఖము కీడు చేయువారికి

విరోధముగా యున్నది" (1 పేతురు 3:12). "దేవుడుపాపుల మనవి ఆలకిం పడని యెరుగుదుము; ఎవడైనను దేవ భక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును" (యోహాను 9:31).

దేవుడు నీతిమంతుల ప్రార్థన లన్నిటికి జవాబిచ్చును. నీవు దేవుని బిడ్డవై యుండి నీతిగా జీవిస్తే దేవుడు నీ ప్రార్థన లన్నిటికి జవాబిచ్చును. ఆయన నీవడిగి నది గాక వేరొకటి ఇయ్య వచ్చును, లేదా నిరాకరించవచ్చును, అడిగినదే ఇయ్య వచ్చును, లేదా అంతకంటె ఎక్కువ యిచ్చును, సజీవుడైన దేవుడు మనము అడుగువాటన్నికంటెను ఊహించు వాట న్నిటికంటెను అత్యధికముగా దయ చేయ శక్తిగలవాడు (ఎఫెసీ 3:20). నీవాయ నయందు విశ్వాసముంచి, ఆయన ఆజ్ఞలకు లోబడి ప్రార్థించుచు యున్న యెడల నీ సంశయములన్నీ తీరిపోవును.

## ఘనత పొందగోరిన సప్పీరా
## (Sapphira, A seeker of glory)

బైబిలు నందలి కొందరు స్త్రీలు సహజముగా తమ భర్తలతో కలిసి చెప్పబడుచుందురు. హవ్వను గూర్చి ఆలోచించినపుడు సహజంగా మనం ఆదామును గూర్చి కూడ ఆలోచిస్తాము. శారాను గూర్చి చెప్పబడినప్పుడు మనం అబ్రాహామును తలంచుకొంటాము. ప్రిస్కిల్ల పేరు చెబితే అకుల కూడ జ్ఞప్తికి వస్తాడు. అననీయ, సప్పీరా దంపతులు కూడ లేఖనాల్లో కలిసే చెప్పబడ్డారు. మనం సప్పీరాను గూర్చి నేర్చుకొనేట ప్పుడు అననీయను వేరుచేయలేము.

అననీయ అనగా యెహోవా కృపగలవాడని అర్థము. సప్పీరా అనగా అందమైనదియని అర్థము. అయితే ఈదంపతులు వారి పేర్లకు తగ్గట్టుగా జీవించలేదని తెలిసికొనబోవుచున్నాము. అననీయ సప్పీరాల చరిత్రను తెలిసికొ నకముందు మనం అపొస్తలుల కార్యములు అను పుస్తకాన్ని చదవాలి.

పెంతెకోస్తు పండుగ దినమున యెరూషలేములో యూదులు ఆ పండుగ కొరకు సమావేశమయ్యిరి. ఆరోజున పేతురు మొట్టమొదటి సువార్త ప్రసంగము ను చేసాడు. అనేకమంది యూదులు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2:41). వీరిలో చాలమంది యెరూష లేములో కాపురముండు వారు కాదు. పెంతెకొస్తను పండుగ జరుపుకొనుటకు వారు ఆ పట్టణమునకు కూడి వచ్చిరి. అపొస్తలుల యొద్దనుండి నేర్చుకొనుటకు వారు ఆ పట్టణమునకు కూడి వచ్చిరి.

సువార్తకు లోబడిన తరువాత క్రీస్తును గూర్చి ఆయన సంఘమును గూర్చి అపొస్తలుల యొద్ద నుండి నేర్చుకొనుటకు వారు యెరూషలేములో ఉండిపోయిరి. బహుశ వారివద్ద సరిపడినంత ఆర్థిక వనరులు ఉండకపోవచ్చును. ఈ నూతన క్రైస్తవుల యెడల యున్న ప్రేమను బట్టి యెరూషలేములో యున్న నూతన క్రైస్తవులు తమ చరస్థిరాస్తులను అమ్మి అక్కర గల వారికి పంచి పెట్టుచుండిరి (అపొ.కా. 2:45; 4:34-35).

ఇప్పుడు అపొ.కా. 4:36-37 కు వద్దాము. బర్నబా ఒకమంచి క్రైస్తవుడు. అతని తోటి క్రైస్తవులు అనుదినము అవుసరములలో యున్నారని గమనించెను. అతడు తన భూమిని అమ్మి దాని వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను.

అపొస్తలుల కార్యములు 5వ అధ్యాయము అననీయ సప్పీరాలతో ఆరంభమగుచున్నది. వీరు కూడ తమ పొలమును అమ్మి దాని వెలను అపొస్తలుల కిచ్చుటకు నిశ్చయించుకొనిరి. గాని వారు అనుకొన్నదానికంటె ఎక్కువ ఇచ్చుచున్నట్లు నటించుటకు ఎంచుకొనిరి. అమ్మినధరలో కొంత వారు దాచుకొని, పూర్తిమూల్యమును అక్కర గల వారి కిచ్చుచున్నట్లు చెప్పుటకు వారిద్దరు నిశ్చయించుకొనిరి.

సంఘము కూడి యున్నచోటికి అననీయ వచ్చి డబ్బుసంచిని అపొస్తలుల యొద్ద పెట్టెను. అప్పుడు పేతురు- అననీయ, నీభూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను? అది నీయొద్ద నున్నప్పుడు నీదే గదా? అమ్మిన పిమ్మట అది నీ వశమై యుండలేదా? యని అడిగెను. అననీయ ఈ మాటలు వినుచునే ప్రాణము విడిచెను. అక్కడున్నపడుచు వారు అతని మోసికొని పోయి పాతి పెట్టిరి (అపొ.కా. 5:12).

ఇంచుమించు మూడు గంటల తరువాత అతని భార్య సప్పీరా, యేమి జరిగినది ఎరుగక లోపలికి వచ్చెను. పేతురు తమ భూమిని అంతకే అమ్మితిరా యని అడుగగా అవును అంతకే యని ఆమె చెప్పెను. తోకె భర్తతో కలిసి పరిశుద్ధాత్మను మోసగించుటకు ఎందుకు ఏకీభవించితివి? యని ఆమెను పేతురు గద్దింపగా వెంటనే ఆమె అతని పాదముల యొద్ద ప్రాణము విడిచెను. తదుపరి ఆమె పాతిపెట్టబడెను.

ఈ సంఘటనను బైబిలులో చదువునప్పుడు అనేక ప్రశ్నలు మనకు ఉద్భవించును. కొన్నింటికి బైబిలే జవాబు చెప్పుచున్నది. మరికొన్ని మన ఆసక్తి కొరకు అడుగబడే ప్రశ్నలు మాత్రమే. వాటిలో కొన్ని:

1. అననీయ సప్పీరాలు వేర్వేరు

సమయాల్లో అక్కడకు ఎందుకు వచ్చారు? "సప్పీరా సమయానికి సిద్ధపడలేనందున" యని పురుషులు జవాబిస్తారు. యిది కొంతమంది స్త్రీల విషయంలో సత్యమేగాని, లేఖనములు ఈప్రశ్నకు జవాబిచ్చుట లేదు. అయితే ఆదిమ సంఘము ప్రతిదినము దేవాలయములో కూడుకొనుచుండిరని మనమెరుగుదుము (అపొ.కా. 2:46; 5:12).

2. మూడు గంటల వ్యవధిలో సప్పీరా తన భర్తయొక్క మరణవార్త తెలియకుండా ఎందుకువున్నది? దీనికి లేఖనములు జవాబిచ్చుట లేదు. గాని గేరెత్‌రీజ్ అనునతడు అపొ.కా. కార్యముల వ్యాఖ్యానములో ఇట్లు వివరించాడు.

"ఎవరైనా మరణిస్తే ముందు సమీప బంధువులకు తెలియజేస్తారు. అయితే సప్పీరాకు యిది తెలియజేయబడలేదంటే, పేతురుగాని అపొస్తలులుగాని ఈ అద్భుతసంఘటన బహిరంగముగా జరిగినందున మౌనము వహించవలసినదని చెప్పియుందురు. తదుపరి హాజరైన వారిలో ఎవరో ఒకరు సప్పీరా దగ్గరకు వెళ్ళి చెప్పలేదంటే, బహుశా వారందరు తమ ఆత్మల పరిశోధనలో నిండి యుందురు. ప్రతవాని తలంపును శోధించుటకును తెలిసికొనుటకును యున్న దేవుని శక్తిని వారందరు ప్రత్యక్షముగా చూచి, ప్రతివాడు తన రహస్య పాపములను గూర్చి, తలంపులను గూర్చి పరిశోధించుకొనుచు దేవుని కృపకొరకు మనవి చేయుటలో తీవ్రముగా నిమగ్నులై యుండిరి. ఈరెండు వివరములు సాధ్యములే".

3. అననీయ, సప్పీరాలను తమ పాపము విషయమై హెచ్చరించి మారు మనస్సు పొందుటకు వారికి అవకాశము ఎందుకు ఇయ్యబడలేదు? పేతురు ముందుగానే అననీయను ప్రశ్నించాడు. మరియు దేవుడతని చంపుటకు ముందు అతని పాపమును వానికి గుర్తు చేసాడు. మానవుని హృదయ కాఠిన్యమును దేవుడు ఎరిగి యున్నారు (మార్కు 3:1-6). తన పాపమును అననీయ పూర్తిగా ఎరిగియే యున్నాడు. తన భర్తతో కలిసిచెప్పుటకు ఒప్పుకొన్న అబద్ధమును గూర్చి ఆలోచించుకొనుటకు సప్పీరాకు అతనికంటె మూడు గంటల సమయము ఎక్కువ వుండెను. "మీ భూమిని ఇంతకే అమ్మితిరా?"యని పేతురు ఆమెను అడిగినప్పుడు, తన అబద్ధమును ఒప్పుకొనుటకు ఆమెకు తరుణం ఇయ్య బడెను (అపొ.కా.5:8). మారు మనస్సు పొందకుండా వారనుకొనిన అబద్ధమునే వర్ణించుటకు ఆమెనిశ్చయించుకొనెను. మారుమనస్సు పొందుటకు అవకాశమున్నను ఆమె దానిని వినియోగించుకోలేదు.

నేర్చుకొనదగిన సూత్రములు

## సప్పీరా అబద్ధికురాలు, మోసగతె

అబద్ధము, మోసము రెండు కలిసే ఉంటాయి. అవి వేర్వేరు పదములే అయినను. ఒకే గుణమును సూచించును. బుద్ధిపూర్వకముగా పెడద్రోవను పెట్టుట, కప్పిపుచ్చుట మోసము. లేఖనములలో యిది అనేక దుష్టలక్షణములగు ద్వేషము, దొంగతనము లోభత్వము, వ్యభిచారము, నరహత్య, బూతులాడుట మొదలగు రీతులుగ ప్రత్యక్షమగును (సామె 26:24; మార్కు 7:22 రోమా 1:29; కీర్తన 10:7).

ఒకటి రెండు కారణాల వలన అబద్ధములు చెబుతారు-తన్ను తాను రక్షించుకొనుట కొరకు లేదా, యితరులను మోసగించుటకు. ఎవనినైనా మోసగించా లంటే అబద్ధము చెప్పాలి. అబ్రాహామును సంరక్షించుట కొరకు, అబ్రాహాము, శారాలు ఇరువురు సగం సత్యాన్నే చెప్పారు. అబీమెలెకు వలన ప్రమాదమున్నదని వారు తప్పుగా ఊహించి అట్లు చెప్పుకొన్నారు. అననీయ, సప్పీరాలు గొప్ప దేవుని సేవకు లని, ఇక్కట్లలో యున్న క్రైస్తవులను గొప్పగా ఆదరించువారని చెప్పుకొన బడునట్లు అబద్ధములాడారు.

అబద్ధాన్ని గూర్చి, మోసాన్ని గూర్చి బైబిలు పలుమారులు హెచ్చరించుచున్నది.

"వాని నోటిమాటలు పాపము నకును కపటమునకును ఆస్పదములు, బుద్ధికలిగి ప్రవర్తింపను, మేలు చేయను వాడు మాని వేసి యున్నాడు" (కీర్తన 36:3).

"మోసము చేయువాడా, వాడి గల మంగలి కత్తివలె నీ నాలుక నాశనము చేయ నుద్దేశించుచున్నది" (కీర్తన 52:2).

"వారి గొంతుక తెరచిన సమాధి, తమ నాలుకతో మోసము చేయుదురు. వారి పెదవుల క్రింద సర్పవిషమున్నది" (రోమా 3:13).

"అందరు ఒకరితో నొకరు అబద్ధము లాడుదురు. మోసకరమైన మనస్సుగలవారై ఇచ్చకములాడు పెదవులతో పలుకుదురు" (కీర్తన 12:2).

అంతేగాకుండా, మోసము యొక్క అరంభస్థావరము హృదయమని లేఖనములు బోధించుచున్నవి. "లోపలి నుండి అనగా మనుష్యుల హృదయము లోనుండి దురాలోచనలు, జారత్వము లును, దొంగతనములును నరహత్య లును వ్యభిచారములును లోభము లును చెడుతనములను కృత్రిమమును కామవికారమును మత్సరమును, దేవదూషణయు అహంభావమును, అవివేకమును వచ్చును. ఈ చెడ్డ వన్నియు లోపలినుండియే బయలు వెళ్లి మనుష్యుని అపవిత్రపరచును"

(మార్కు 7:21-23).

"హృదయము అన్నిటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది. దాని గ్రహింపగలవాడెవడు?" అని ప్రవక్తయైన యిర్మియా వ్రాసాడు (యిర్మీ 17:9). హృదయములో ఉద్భవించినది మంచిగాని చెడుగాని నాలుక ద్వారా బయలు వెళ్లును.

**సప్పీరా వేషధారి**

తాను కానిదానిని ఉన్నదానివలె నటించుట వేషధారణయగును. గ్రీకు నాటకాలలో కొందరు ముసుకులు ధరించి ఆయా వేషములు వేసేవారు. వేషధారియైన వాడు వేరొక వ్యక్తివలె నటిస్తాడు. యేసు కొన్ని సందర్భాలలో శాస్త్రులను, పరిసయ్యులను వేషధారులని పిలిచారు (మత్తయి 6:1-2, 5,16; లూకా 20:19). పరిసయ్యుల యొక్క వేషధారణ, దుష్టత్వాన్ని పెంచేలాగున పులిపిండి వంటిది యని యేసు చెప్పారు (లూకా 12:3).

అననీయ సప్పీరాలు తమ భూమిని అమ్మి దాని వెలను అక్కర గల క్రైస్తవులకు సహాయము చేయుటకు నిశ్చయించుకొన్నారు. తదుపరి ఆ డబ్బును గూర్చి అబద్ధము చెప్పుటకు యిద్దరు నిశ్చయించుకొన్నారు. ఆభూమి, ఆడబ్బు అంతా వారిదేగదా యని పేతురు వారిని హెచ్చరించాడు. వారి హృదయములు నిజానికి పేదలకు సహాయము చేయుటకు గాక, మానవుల ఘనత కొరకు ఎదురు చూచాయి .

అనేకులు క్రైస్తవులమనుకొంటారు గాని యితర క్రైస్తవుల సమక్షములోనే వారు అట్లు ప్రవర్తిస్తారు. వారు కాకపోయినను క్రైస్తవుల సమక్షములోనే వారు అట్లు ప్రవర్తిస్తారు. వారు కాకపోయినను క్రైస్తవుల వలె నటిస్తారు. కొందరు యిచ్చుట విషయంలో సప్పీరా వలె నటిస్తారు. గొప్ప త్యాగం చేసి దేవుని సేవార్థమై యిచ్చుచున్నామని నటిస్తారు. నిజానికి వారు సమృద్ధిలోనే యుంటారు. కొందరు సంఘములో చెప్పబడునట్లు పెద్ద మొత్తములోనే యిస్తారు. యిట్టి వారందరు వేషధారుల జాబితాలోనికి వస్తారు. యేసు గనుక వారిని గూర్చి చెప్పవలసి వస్తే, వేషధారులని ఆయన వారిని చెబుతారు.

నీతిక్రియలు, వేషధారణ రెండు కలిసి యుండవు. మనం ఎంత నటించినా, ఎంత ప్రయత్నించినా సత్యము బయలు పరచబడును. ఇప్పుడు కాకపోతే, తీర్పు దినమున బయలుపరచబడును. మనము నిష్కపటమైన ప్రేమ కలిగి యుండాలని, సమస్తమైన కపటమును, వేషధారణను మాని నిర్మలమైన వాక్యమును పాలను ఆపేక్షించాలని పేతురు హెచ్చరించాడు 1 పేతురు 1:22; 2:1).

**సప్పీరా తన భర్తకు మితిమీరిన విధేయత చూపింది**

అననీయ చెప్పిన పాపములో పాలుపొంద కుండా సప్పీరా తన్నుతాను నిగ్రహించుకోగలదా? అననీయ సప్పీరా యిద్దరు క్రీస్తు సంఘసభ్యులే. క్రొత్తనిబంధన ఇప్పుడు అమలులోనికి వచ్చినది. స్త్రీలు పురుషుల కంటే తక్కువ వారని దేవుని ఉద్దేశ్యము కానే కాదు. దేవుడు స్త్రీ పురుషుల నిద్దరిని సమానముగనే చేశారు. గాని వారికి వేర్వేరు పాత్రలననుగ్రహించారు. సంఘములో స్త్రీలకు నాయకత్వపు పాత్ర లేదు (1 తిమోతి 2:11-12; 1 కొరింథీ 14:34). మరియు భార్యలు భర్తలకు లోబడి యుండాలి (ఎఫెసీ 5:21-31). దీనిని బట్టి భర్తలు కఠినముగా యుండాలని దీనియర్థము కాదు. ప్రతిచోట, ఇంటిలోగాని, ఆఫీసులోగాని, ఏదైనా సంస్థలో గాని అధికారి, లేక యజమాని ఒకరుండాలి. గృహంలో అయితే పురుషుడు యజమానిగా యుండాలని దేవుడు సంకల్పించారు; అలాగే పురుషులే సంఘ నాయకులై యుండాలి. అది దేవుని సంకల్పము దానిని మనం ఎన్నడు మార్చరాదు. గనుక కావాలంటే సప్పీరా తన భర్తకు అవిధేయత చూపించగలదా? అవును అని మనం చెప్పక తప్పదు. వారిద్దరిది అనుకోకుండా జరిగిన పాపము కాదు. దానిని వారిద్దరు యోచించి అమలు పర్చారు. దేవుని మోసగించుట తప్పు అని సప్పీరా తన భర్తను హెచ్చరించి యుండవలసినది. ఆమె అతనితో ఏకీభవించుటకు నిరాకరించి యుండవలసినది. ద్వితీయో 13:6-8 యిట్లు చెప్పుచున్నది :

"నీతల్లి కుమారుడేగాని నీ సహోదరుడేగాని, నీ కుమార్తెయేగాని నీకౌగిటి భార్యయేగాని నీప్రాణస్నేహితుడేగాని భూమి యొక్క ఈ కొన మొదలుకొని ఆ కొనవరకు నీకు సమీపముగా నుండినను నీకు దూరముగా నుండినను, నీచుట్టునుండి జనముల దేవతలలో నీవును నీ పితరులును ఎరుగని యితర దేవతలను పూజింతము రమ్ము అని రహస్యముగా నిన్ను ప్రేరేపించిన యెడల వారి మాటకు సమ్మతింప కూడదు; అవశ్యముగా వారిని చంపవలెను".

పాతనిబంధన ప్రకారము బంధువుల పాపముతో పాలివారు కాకుండ ప్రజలు హెచ్చరింపబడిరి. సప్పీరాకు ఈ సంగతి తెలుసు. సరిగదా క్రీస్తు కొరకు బంధువులను మిత్రులను విడనాడిన వారికి ప్రతిఫల మియ్యబడునని మత్తయి 19:29లో చెప్పబడెను. మరియు యితరులెవరికంటె మనము క్రీస్తును ఎక్కువ ప్రేమించాలని మార్కు 10:37లో చెప్పబడినది. అన్నిటి కంటె ముందు మనం దేవుని వుంచాలి. మానవులకు

కాదుగాని మనం దేవునికే లోబడాలి (అపొ.కా.5:29). సప్పీరా తన భర్తకే లోబడినది గదాయని ఆమె యెడల మనం సానుభూతి చూపరాదు. లేఖనములలో యున్న సందర్భమును బట్టి సప్పీరా తన భర్త యొక్క పాపములో బుద్ధిపూర్వకముగా, చురుకుగా పాల్గొనినది.

అననీయ సప్పీరాలు యిద్దరు దేవునితోను, మానవునితోను అబద్ధము లాడారు. వారు వేషదారులు. నిజానికి అపవాది చేతిలో కీలు బొమ్మలు.

నీవు సప్పీరాలాగున ఉన్నావా? నీ భర్తయొక్క పాపములో పాలు పొందుటకు యిష్టపడుదువా?

ఆదాము హవ్వలు, శారా అబ్రాహాము, అననీయ సప్పీరా ప్రిస్కిల్ల అకుల అను దంపతులు బైబిలులో మనకు కనబడుదురు. హవ్వ సాతాను శోధనకు లొంగిపోయింది. తన భర్తను పాపము చేయుటకు ప్రోత్సహించింది (ఆదికా 3:1-8). 65 సంవత్సరముల వయస్సులో శారా రూపవతి (ఆదికా 12:11-13). అబ్రాహాము శారాలిరువురు రెండు సార్లు అబద్ధము లాడారు (ఆదికా 12:20). అకుల ప్రిస్కిల్లలు డేరాలు కుట్టుకొనుచు వాక్యమును బోధించేవారు. వారిద్దరు కలిసి అపొల్లోకు సత్యమును బోధించారు. (అపొ.కా. 18). అననీయ సప్పీరాలిద్దరు దేవుని మోసగించడానికి కుట్రపన్నారు. వారిద్దరు వాడిపోయిన పూవులవలె అకస్మిక మరణము నొందారు.

నీభర్తతో నీకు గల సంబంధము ఎట్టిది? దేవుని సేవ కొరకు నీవు సహాయకురాలివా? అభ్యంతర కారకురాలివా? పాపము చేయుటకు హవ్వవలె అతనిని నీవు ప్రోత్సహించు చున్నావా? లేదా సప్పీరా వలె అతని పాపములో పాలాభాగస్థురాలివా? మోషే ద్వితి 13:6-8 లో చేసిన బోధ జ్ఞాపకముంచుకొనుము. మనం పాపము చేయునట్లు మన భర్తలను ప్రోత్సహించకూడదు. దేవుని పనికివారు అభ్యంతరముకాకూడదు (మత్తయి 10:37 19:29).

– బోనీ రష్మోర్

## యేసును వెంబడించుట
## (Following Jesus)

అనేకులు తాము యేసు యొక్క అనుచరుల మనుకొంటారు. దైనందిన జీవితంలో యేసును అనుకరించుట కంటె యోగ్యమైనది వేరొకటి లేదు. నిత్యజీవ మార్గము యేసు ద్వారానే యున్నది (యోహాను 3:15,16;14:6). క్రైస్తవుని క్రీస్తునడిపించు మార్గము అతి శ్రేష్టమైనదే అయినను అది ఎన్నడు సులభమైనది కాదు. యేసు యొక్క మాటలను

గమనించుము; "ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని తన సిలువనెత్తుకొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొను వాడు దాని దక్కించు కొనును" (మత్తయి 16:24-25). యేసు తన్ను వెంబడించువారినుండి అత్యంత పటిష్టమైన పట్టుదలను కోరుచున్నారు. మరల లూకా 9:57-62లో ఆయన చెప్పిన మాటలను గమనించుము.

"వారు మార్గమున వెళ్లు చుండగా ఒకడు - నీవెక్కడికి వెళ్లినను నీవెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను, అందుకు యేసు - నక్కలకు బొరియ లును, ఆకాశపక్షులకు నివాసములును కలవు గాని మనుష్య కుమారునికి తలవాల్చుటకైనను స్థలము లేదని అతనితో చెప్పెను. ఆయన మరి యొకనితో నావెంట రమ్మని చెప్పెను. అతడు నేను వెళ్లి మొదటనా తండ్రిని పాతి పెట్టుటకు సెలవిమ్మని మనవి చేసెను. అందుకాయన మృతులు మృతులను పాతి పెట్టుకొననిమ్ము ; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను. మరియొకడు ప్రభువానీ వెంటవచ్చెదను గాని నా యింట నున్న వారియొద్ద సెలవు తీసికొని వచ్చుటకు మొదటనాకు సెల విమ్మని అడుగగా యేసు -నాగటి మీద చెయ్యిపెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను".

అపో.పౌలు ఎఫెసీ 4:1-3లో చేసిన ఉపదేశమును కూడ గమనించుము; "కాబట్టి మీరు సమాధానమనుబంధము చేత ఆత్మకలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధకలిగిన వారై ప్రేమతో ఒకనినొకడు సహించుచు మీరుపిలువబడిన పిలుపునకు తగినట్టుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను". యేసు మనలను ఈజీవితము నుండి నిత్యజీవితముకు నడిపించును. ఆమార్గము సంకుచితమును, ఇరుకునైయున్నది (మత్తయి 7-13-14). అయినను ఆమార్గములో ఆయన మనకు సహాయమును వాగ్దానము చేసి యున్నారు (మత్తయి 28:20). మరణపర్యంత, అంతము వరకు సహించితే పరలోకము మన బహుమానమగును.

– వేయిన్ బేరియర్

# వినయము నుండి పరిశుద్ధత
## (Holiness from Humility)

పరిశుద్ధత, వినయము. వీటిలో ఒక దానిని దేవుని నుండి మనము పొందుదుము. రెండవది మనకు మనము తగ్గించుకొనుట. ఇవి లేకపోతే మన రక్షకునివలె యుండ లేము, పరలోకము చేరుకోలేము.

"మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోకములో గొప్పవాడు" అని యేసు చెప్పెను (మత్తయి 18:3-4). పరిశుద్ధాత్మ ద్వారా అపొ.పౌలు ఇట్లు వ్రాసాడు. "అందరితో సమాధా నమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువునుచూడడు" (హెబ్రీ 12:14). వినయము, పరిశుద్ధత ఈ రెండు ప్రాము ఖ్యమే. అవిలేకుండ మనము పాపము వలన కలుగు ఘోరపర్యవసానము నుండి తప్పించు కొనలేము.

వినయము దేవుని వాక్యము వినుట కు ప్రోత్సహించును అది మన రక్షణకు అత్యవసరము (రోమా 10:17).

మనము దేవుని వాక్యము నుండి వినుచున్నది సత్యమని నమ్ముటకు వినయము మనకు సహాయపడును (మార్కు 10:10, హెబ్రీ 11:6).

మారుమనస్సుపొంది, గత జీవితమునుండి వేరైన విధముగా జీవింప నిశ్చయించు కొనుటకు వినయము మనకు సహాయపడును (లూకా 13:3; అపొ.కా. 17:30).

వినయ హృదయము వలన యేసే ప్రభువులకు ప్రభువని నోటితో ఒప్పుకొనుటకు సహాయపడును. ఆయన నామమును ఒప్పుకొనకుండా మనము రక్షింపబడలేము (రోమా 10:9).

వినయము కలిగి యుంటే పాప క్షమాపణ నిమిత్తము మనము బాప్తిస్మము పొందుదుము. బాప్తిస్మము యొక్క భావమును గ్రహింతుము (అపొ.కా. 2:38; 1 పేతురు 3:21; రోమా 6:3-4).

వినయము కలిగి యుంటే విశ్వాసజీవితమును సంపూర్ణముగా జీవించుదుము. రక్షణలో ఎదుగు దుము (1పేతురు 2:11-12).

వినయము లేకుండా మనం రక్షింపబడలేము. మన ఆత్మల రక్షణ నిమిత్తము దేవుని సంకల్పమును స్వీకరించుటకు అంగీకరించుటకు అది నడిపించును.

మనం రక్షింపబడాలంటే అనేక

సంగతులు అవుసరము. అనుక్షణం ఆయన మనకు అవుసరం. బాప్తిస్మము యొక్క అవుసరతను ప్రజలు ఎందుకు శంకింతురు? నిజమైన మారుమనస్సు ఏదో ప్రజలు ఎందుకు వాదింతురు? వినయము యొక్క అత్యవసరతను వారు మరచినందునా ? మనకు కాదు, దేవునికే ఘనతను ఆపాదించుట వినయమగును. మన స్వార్ధాన్ని ప్రక్కన బెట్టి, రక్షణ నిమిత్తము ఆయన సత్యము అవుసరమని మనం గ్రహించాలి.

దేవుడు మాత్రమే మన ఆత్మలను పరిశుద్ధపరచగలరు. ఆయనచే కడుగ బడినప్పుడు పరిశుద్ధతతో ఆయన మన లను ఆశీర్వదించును. అప్పుడు పవిత్ర హృదయమును గూర్చిన మన ప్రార్ధనలకు జవాబు లభించును. మనము వినయ మును గూర్చి నేర్చుకొని దానిని కొన సాగించుచు యున్న యెడల దేవుడు మనకు పరిశుద్ధతననుగ్రహించును. అది మనకు లభ్యము కానిది కాదు. మన నేత్రములను క్రీస్తు సిలువపై కేంద్రీకరించి మన సొంత సిలువను అనుదినము భరించుచు యుంటే అది మనకు సాధ్యమగును (లూకా 9:23).

పరిశుద్ధత ఈలోకంలో ఎంత అరుదైనంటే అది భూమిలో ఎక్కడో దాచబడిన ముత్యము వలె యున్నట్లు న్నది.

దానిని పొందుటకు అనుదినము దేవుడు మనకు అవకాశములు కల్పించుచు యున్నారు. మనం వినయ విధేయతలతో ఆయన గ్రంథమందు వెదకి ఆయనకు లోబడాలి.

దేవుడు ఆజ్ఞలన్నిటి యెడల వినయ విధేయతలు మనం ప్రదర్శించితేనే దేవుడు మనలను పరిశుద్ధులుగా ఎంచును.

మనకు అనుగ్రహింపబడేది పరిశుద్ధత గాని దానిని అనుదినం మనము జీవించాలి. అపో. పేతురు ఇట్లు చెప్పుచున్నాడు: "పర లోకమునుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీకు సువార్తప్రకటించిన వారిద్వారా మీకిప్పుడు తెలుపబడిన సంగతుల విషయమై తమ కొరకు కాదు గాని మీకొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలు పరచబడెను: దేవదూతలు ఈ కార్యము లను తొంగిచూడగోరుచున్నారు.

"కాబట్టి మీ మనస్సు అనునడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణకలిగి యుండుడి. నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీపూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశు ద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై యుండుడి.

పక్షపాతము లేకుండ క్రియలను బట్టి ప్రతివానికి తీర్పుతీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్ధన చేయుచున్నారు గనుక మీరు పరదేశులై యున్నంత కాలము భయముతో గడుపుడి. పితృ పారంపర్యమైన మీవ్యర్థప్రవర్తనను విడిచి పెట్టునట్లుగా వెండి బంగారముల వంటిక్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడ లేదు గాని అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునైన గొర్రెపిల్ల వంటిక్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురుగదా, ఆయన జగత్తు పునాది వేయబడకయునుపే నియమింప బడెను. గాని తన్ను మృతులలోనుండి లేపి తనకు మహిమనిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మా నిమిత్తము కడవరికాలముల యందు ఆయన ప్రత్యక్షపరచబడెను" (1పేతురు 1: 12-20).

మన జీవితంలో పరిశుద్ధత, వినయములు కలిగి యుండు నట్లు ప్రోత్సహించుటకు ఈ మాటలు మనకు వ్రాయబడ్డాయి. అవి నీకున్నాయా? మన మిత్రులకు, కుటుంబమునకు, ఈ లక్షణములుగోచరమువుచున్నాయా? మనం ధరించే దుస్తులలో ఈ లక్షణములు కనబడుచున్నవా ?

నీజీవితంలో పరిశుద్ధత ఎక్కడ వున్నది? నీ జీవితంలో వినయం ఎట్లున్నది? వినయం ప్రదర్శించుట నీకు కష్టమయితే చిన్నబిడ్డల జీవితం చూడు. తప్పుచేస్తే వారు ముందే 'సారీ' చెబుతారు. జీవిత విలువలు నేర్చుకొనడానికి ఆసక్తి చూపుతారు. పెద్దవారికంటె పిల్లలు ప్రేమచూపిస్తారు. ఎక్కువ ప్రేమిస్తారు. సాత్వికులు గనుక తలిదండ్రులకు సమీపముగా ఎల్లవేళలా యుంటారు. వారు సంతోషంతో యుంటారు. భద్రత కలిగి యుంటారు. తమ వినయాన్ని బట్టి చిన్న పిల్లలు ఈ లక్షణములను కలిగి యుంటారు. అట్టి వారిదే పరలోక రాజ్యమని అ... కొరకే యేసు ప్రభువన్నారు.

మనందరం పసితనపు అమాం... కత్వాన్ని కోల్పోయాము. పెద్దవారమై ఆత్మావలోకనం చేసుకొంటే పరిశుద్ధత యొక్కసౌందర్యము మనలో కానరాకు న్నది. అయితే శుభవార్త యేమంటే దేవుడు దానిని మనకియ్యగోరుచున్నారు. మనం ఆయన వలె ఆత్మీయంగా పెరుగుచు యుంటే ఆయన పరిశుద్ధతతో అభివృద్ధి జెంద గలము.

- జెఫ్ వీలెండ్

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

# మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనును
## (The Mortal will put on immortality)

ఈ జీవితానంతరము మన ఆత్మ రెండునిత్య స్థావరములలో ఏదో ఒక దానిలో యుండునని బైబిలు బోధించు చున్నది. "పునరుత్థానమును జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయి నను మరల బ్రదుకును" అని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 11:25) "మృతుల పునరుత్థానము లేని యెడల క్రీస్తుకూడ లేపబడి యుండ లేదు. .. క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు" అని పౌలు చెప్పాడు (1కొరింథీ 15:13-18). గాని క్రీస్తు మృతులలో నుండి లేపబడెనని మన మెరుగుదుము. అందు వలన అమరత్వ మును గూర్చిన నిరీక్షణ కలిగి యున్నాము. "క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించు కొనవలసియున్నది. ఈక్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు ఈ మర్త్య మైనది అమర్త్యతను ధరించుకొని నప్పుడు -విజయమందు మరణము మ్రింగివేయ బడెను అను వాక్యము నెరవేరును". (1కొరింథీ 15:53-54). అమరత్వము లేక అమర్త్యతను గూర్చిన మన నిరీక్షణ మృతులలో నుండి లేచిన యేసు యొక్క పునరుత్థానముపై ఆధారపడి యున్నది. ఆయన మరల తిరిగి వచ్చును వాగ్దానము పై ఆధారపడి యున్నది.

తాత్కాలికమైన ఈ భౌతిక జీవితము తరువాత కూడ జీవించాలనే కోరిక ప్రజలు కలిగి యున్నారు. ప్లేటో వేదాంతవేత్త మానవుని నాశనముగా వింపబడని, అమరత్వము గల ఆత్మను గూర్చి వ్రాసాడు. మరియు దానిలో యున్న దైవిక మూలాంకమును గూర్చి వ్రాసాడు. ప్రజలందరు నిత్యము కొనసాగింపబడు వ్యక్తిత్వము గలవారని తామస్ వారెన్‌గారు వ్రాసారు. అయితే మనలను మార్చగల వ్యక్తి ఒకే ఒక్కరు న్నారు. ఆయన పునరుత్థానము ద్వారా మనలను అమరత్వములోనికి మార్చగలవాడు ఒకే ఒక్కడు..... ఆయనే దేవుని కుమారుడైన యేసు క్రీస్తు! క్రైస్తవునికి నిత్యజీవిత నిరీక్షణ యున్నది. అవిశ్వాసికైతే మత్తయి 25:46లో వర్ణించబడిన నిత్యనాశనమున్నది.

**ప్రాణమువలన మనము నిత్యత్వము నుండి బహుస్వల్పముగా వేరు చేయబడి యున్నాము:**

మన జీవము అంతలో కనబడి అంతలో మయమైపోవు ఆవిరివంటిది. "మీజీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే" యని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 4:14). దేవుని బిడ్డలవలె అనుదినము ఆయన సేవలో ఉత్సాహముతో నెమ్మదిగాఉంచబడగా, ప్రభువువచ్చినప్పుడు క్రీస్తునందు మృతులైన వారు మొదట లేతురు(1థెస్స4:16). గనుక ఆదినమందు దేవుని ప్రజలు నిత్యత్వములోనికి సంతోషముతో ప్రవేశింతురు. అందువలన మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించు కొనులాగున మనందరము జీవింప బద్ధులమై యున్నాము. "ఓమరణమా నీ ముల్లెక్కడ? ఓమరణమా నీవిజయమెక్కడ?".

-జేమ్స్‌షారిన్

వాక్యపరిచర్య చేసిరి.ముఖ్యముగా మధ్యాహ్నన కాలమందు బోధకులకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడెను.అదే సమయమందు సత్యవాణి రెండవ అంతస్థులో స్త్రీలకు ప్రత్యేక కూడికలు జరుగగా సోదరి బోనీరష్మోర్,మరియు ఏలీన్ కెల్లీగారు స్త్రీలకు ఉపదేశించిరి.సోదరి సువార్తమ్మగారు, కబిత గూటం గార్లు తెలుగునకనువదించిరి.సాయంత్రం కూటములో థెర్మన్ హాడ్జ్‌గారు, జిమ్ కెల్లీగారు వాక్యోపదేశముగావించిరి.

7వ తేదీ ఉదయం థెర్మన్‌హాడ్జ్ గారు, వినయ్‌డేవిడ్ గారు,విల్‌కట్ గారు వాక్యపరిచర్య చేసిరి.మధ్యాహ్నం జిమ్‌కెల్లీ గారు,లూయిస్ రష్మోర్ గారు బోధకులకు ఉపదేశించుచుండగా,సోదరి బెట్టీచోట్ గారు స్త్రీలకు ఉపదేశించిరి. రాత్రివేళ కూటములో లూయిస్ రష్మోర్ గారు, జిమ్‌కెల్లీ గారు వాక్యపరిచర్య చేసిరి.ఆరోజు ఇద్దరు క్రీసులోనికి బాప్తిస్మము పొందిరి.

8వ తేదీ ఉదయం రష్మోర్ గారు, జిమ్‌కెల్లీ గారు వాక్యపరిచర్యచేసిరి.స్త్రీలకు బోనీరష్మోర్ గారు ఉపదేశించిరి. రాత్రివేళ జేమ్స్‌విల్‌కట్‌గారు,జిమ్‌కెల్లీ గారు వాక్యోపదేశముగావించిరి. ఆ రోజు ఒక స్త్రీ క్రీస్తులోనికి బాప్తిస్మముపొందెను.

ఈ లెక్చరర్‌షిప్ కయిన ఖర్చులన్నియును స్థానిక క్రీస్తుసంఘస్థులు ధారళముగా ఇచ్చిన విరాళములతో నిర్వహించబడెను.విదేశీ సోదర సోదరీలకు స్థానిక సంఘస్థులే మంచి భోజనమును సరఫరా చేసిరి.ప్రభువు నామము ఘనపరచబడెను.

2012 నవంబరు 11వ తేదీ ఆదివారము న్యూఢిల్లీలోని సంఘము రెండుకోట్ల రూపాయల వ్యయముతో నిర్మించిన ఆలయమును ప్రభువు సేవార్థమై ప్రతిష్ఠింపబడెను.న్యూఢిల్లీ నడిబొడ్డున క్రీస్తుసంఘమునకు ఒక శాశ్వత ఆరాధన స్థలము నిర్మించబడుట హర్షనీయము.అక్కడ సంఘము గత 45 సంవత్సరములుగా పోగుచేసిన బిల్డింగ్ ఫండ్ ద్వారా ఇంత గొప్పపని సాధ్యమాయెను.అక్కడ సన్నీడేవిడ్‌గారు,ఫ్రాన్సిస్‌డేవిడ్ గారు,వినయ్ కుమార్ గార్లు సంఘపెద్దలుగా యుండి దేవుని సంఘ పనిని పర్యవేక్షించుచున్నారు.

# మీకొకగొప్పసదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

## Satya Vani

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722

RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP-VM/KD/02/2012-2014

To

From:
**SATYA VAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004